క్లుప్తంగా

సినీ నటుడు ఫిష్ వెంకట్ సందడి



కాళేశ్వరం: మహదేవపూర్ మండలంలో సినీ నటుడు ఫిష్ వెంకట్ సందడి చేశారు. ఆదివారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి అన్నారం బరాజ్ వద్ద ఆయన మిత్రులతో సందర్శించారు.

శ్రావణమాసం ఆదాయం రూ.40.74లక్షలు

కాళేశ్వరం: ఆగస్టు 3వ తేదీన ప్రారంభమైన శ్రావణమాసం నేటితో (సోమవారం) ముగియనుంది. మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానానికి నెల రోజులుగా నెల రోజులగా ఆలయంలో తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. స్వామివారి గర్భగుడిలో ప్రత్యేక అభిషేక పూజలు, లక్షబిల్వార్చన(లక్ష పత్రి) పూజలను అత్యధికంగా నిర్వహించారు. దీంతో పాటు ప్రసాదాల ద్వారా ఆలయానికి రూ.40.74లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ వర్గాలు తెలిపారు.

సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి



భూపాలపల్లి అర్బన్/ భూపాలపల్లి రూరల్: ప్రతి కాలనీలో కాలనీవాసులందరు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ నరేష్‌కుమార్ కోరారు. పట్టణంలోని హైటెక్‌కాలనీ, జీఎంఆర్ కాలనీల్లో కాలనీ వాసులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ప్రాముఖ్యతను సీఐ వివరించారు. పలు కాలనీల్లో జరిగిన దొంగతనం కేసుల్లో సీసీ కెమోరాల ఆధారంగా నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రతి కాలనీల్లో సీసీ కెమోరాల ఏర్పాటుపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

కలిసికట్టుగా ముందుకు సాగాలి



మహాముత్తారం: నేటి నుంచి మండలంలో నిర్వహించే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ బూతులో 200 సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు. అదే విధంగా త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని అందరం కలిసి కట్టుగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకులు కల్వచర్ల రాజు, బౌతు లచ్చయ్య, బూత్ అధ్యక్షుడు మంద రాజు, గుగ్‌లోత్ వంశి, నరేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఆకుల రాజ్‌కుమార్ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చెసినట్లు తెలిపారు. ఈ దాడిలో రూ.2,090 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని, పేకాట ఆడుతున్న వ్యక్తులు పారిపోతుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విష జ్వరంతో వ్యక్తి మృతి



భిక్షపతి (ఫైల్)

ములుగు రూరల్: విష జ్వరంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని జంగాపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జంగాలపల్లి గ్రామానికి చెందిన కూచనపల్లి భిక్షపతి (40) కుల వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. కుటుంబ పోషణ గడవక ఇటీవల హనుమకొండకు వెళ్లి జీవనం కొనసాగిస్తూ ఇటీవల గ్రామంలో శ్రావణ మాసం సందర్భంగా పోచమ్మ తల్లి బోనాల కోసం వచ్చి అనంతరం అనారోగ్యం బారిన పడ్డాడు. స్థానికంగా చికిత్స అందించిన ఫలితం లేకపోవడంతో హనుమకొండలోని ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం అందించిన కూడా మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి రూరల్: జిల్లాలో భారీ వర్షాలతో చెరువులు, వాగులలో ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదనపు ఎస్పీ బోనాల కిషన్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలం మోరంచపల్లి వాగు ఉధృతిని డీఎస్పీ సంపత్‌రావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు విద్యుత్ స్తంభాలు, వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు ప్రజలు, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని తెలిపారు. విపత్కర పరిస్థితిలో ప్రజలకు సేవలందించడానికి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఎటువంటి సాయం కావాలన్నా 100కి లేదా స్థానిక పోలీస్ అధికారులకి ఫోన్ చేయాలని సూచించారు.

చిట్యాల: భారీ వర్షాలతో చెరువులు, వాగుల ప్రవాహం ఎక్కువవుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదనపు ఎస్పీ బోనాల కిషన్ కోరారు. ఆదివారం మండలంలోని నైన్‌పాక గ్రామ శివారులోని పరిసరాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రజలు బయటకు రావద్దని కోరారు. రైతులు పొలాల వద్దకు వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వాగుల వద్దకు ఎవరూ వెళ్లరాదని అన్నారు. ప్రవాహం ఎక్కువ ఉన్న చోట మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. మండలంలోని మోరంచపల్లి, కమలాపూర్, బాంబులగడ్డ, రాంపూర్, ఆజాంనగర్, వివిధ గ్రామాలలో తహసీల్దార్ ఆదివారం పర్యటించారు. మోరంచవాగు, బొగ్గులవాగు వరద ఉధృతిని పరిశీలించి ముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. కూలిపోయే దశలో ఉన్న ఇళ్లను ఖాళీచేసి వెళ్లాలని సూచించారు. మండలంలోని కమలాపూర్, భూపాలపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో రెండు పునరవాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు రామస్వామి, ఆజారోద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.



టేకుమట్ల: చలివాగు వంతెనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై ప్రసాద్



కమలాపూర్ గ్రామస్తులకు సూచనలు చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

టేకుమట్ల: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ముంపు ప్రాంతాల్లో పర్యటించి వరదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరవులు పూర్తిగా నిండుకున్నాయని వాగులు భారీగా ప్రవహిస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని సూచించారు. అలాగే గ్రామాల్లోని శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అన్నారు. రైతులు వ్యవసాయ బావుల వద్ద మోటర్లను, స్టార్టర్లను, తడిచిన స్థంభాలను నేరుగా తాకరాదన్నారు. పిడుగుల వల్ల ఎంతో మంది చనిపోతున్నారని రైతులు పంట పొలాల్లో చెట్ల కింద ఉండరాదన్నారు. వరదల్లో ప్రయాణం సురక్షితం కాదని కావున వర్షం లేనప్పుడు మాత్రమే ప్రయాణించాలని అన్నారు. ఆయన వెంట కానిస్టేబుల్ నాగరాజు, టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లు ఉన్నారు.



కాళేశ్వరం: వరదను పరిశీలిస్తున్న అధికారులు

కాళేశ్వరం: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాళేశ్వరం ఎస్సై సీహెచ్ చక్రపాణి ఆదివారం ఒక ప్రకటనలతో పేర్కొన్నారు. ఎవరు ఇళ్ల నుంచి బయటకు రాకూడదని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎవరూ ఉండకూడద తెలిపారు. గోదావరి తీరాల్లోకి మత్స్యకారులు చేపలు పట్టుటకు వెళ్లొద్దని సూచించారు. గోదావరి, చెరువులు, వాగుల్లోని నీటిలోకి దిగొద్దన్నారు. కరెంటు స్తంభాలు, కరెంట్ పోల్స్ ముట్టుకోకుండా దూరంగా ఉండాలని పేర్కొన్నారు.

వరద ఉధృతి పరిశీలన

కాళేశ్వరం గోదావరి వద్ద వరద ఉధృతిని అధికారులు పరిశీలించారు. తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎస్సై చక్రపాణి, కార్యదర్శి సత్యనారాయణ వరద ఉధృతి పెరుగుతున్నందున ముందస్తుగా చిరు దుకాణాదారులను అప్రమత్తం చేశారు. ఎగువ నుంచి వరద తరలివస్తున్నదున దుకాణాలు ఖాళీ చేయాలని సూచించారు. పూసుకపల్లి గ్రామానికి వరద ముప్పు ఉండడంతో సురక్షితంగా ఉండాలన్నారు.

పొంగిన వాగులు వంకలు



టేకుమట్ల: ఉధృతంగా ప్రవహిస్తున్న చలివాగు



జమ్‌షెడ్‌బేగ్‌పేటలో బ్రిడ్జి వద్ద తాత్కాలిక రోడ్డుపై ప్రవహిస్తున్న వరద

టేకుమట్ల: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లోని చెరువులు పూర్తిగా నిండి మత్తడి పోస్తున్నాయి. అలాగే మండలంలోని చలివాగు, మానేరులో నిండుకుండలా వరద ప్రవాహం కొనసాగుతుంది.

రేగొండ(కొత్తపల్లిగోరి): వర్షాలకు కొత్తపల్లిగోరి మండలంలోని జమ్‌షెడ్‌బేగ్‌పేట వద్ద నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన తాత్కలిక రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో రేగొండ నుంచి కొత్తపల్లిగోరికి రాకపోకలు నిలిచిపోయాయి.



మొగుళ్లపల్లి: ఉధృతంగా ప్రవహిస్తున్న చలివాగు

పరామర్శ

రేగొండ: మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి పెంట రవి తండ్రి ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సీపీఐ రాష్ట్ర నాయకుడు కోరిమి సుగుణ ఆదివారం పరామర్శించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పైండ్ల శాంతికుమార్, జిల్లా నాయకులు సమ్మిరెడ్డి, మోటుపలుకుల రమేశ్, సోతుకు ప్రవీణ్, అన్నారపు రాజేందర్, కుదుదుల వెంకటేష్, జోసఫ్, క్రాంతికుమార్ ఉన్నారు.

సెల్ టవర్లను తొలగించాలి



సంతకాలు చేస్తున్న కాలనీవాసులు

భూపాలపల్లి అర్బన్: మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులోని కారల్‌మార్క్స్ కాలనీలో ఉన్న సెల్ టవర్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కాలనీ వాసులతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాత్యరాజు సతీష్ మాట్లాడుతూ.. పది సంవత్సరాల క్రితం నుంచి సెల్ టవర్‌ను తొలగించాలని ప్రజలు తెలుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదదని ఆరోపించారు. సెల్ టవర్ అనుమతులను రెన్యువల్ చేసి అధికారులు సహకరిస్తున్నట్లు వాపోయారు. రేడియేషన్ వలన చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. వెంటనే టవర్లను తొలగించాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు శ్రీకాంత్, రాజేష్, మహేష్, రాంబాబు, సంతోష్, యాకుబ్‌పాషా, తిరుపతి, కృష్ణ, రజితలు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



పోచమ్మకు మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

టేకుమట్ల: మండలంలోని వెలిశాలలో గ్రామస్తులు పోచమ్మ బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ పోచమ్మగుడికి చేరుకుని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతలపెల్లి విజయాస్వామిరావు, బండి రజిత, భారతి, మమత, స్వరూప, పద్మ, తదితరులు ఉన్నారు.

సీపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసనలు



భూపాలపల్లి అర్బన్: నిరసన చేస్తున్న నాయకులు



ములుగులో..

భూపాలపల్లి అర్బన్: నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా ఆదివారం పెన్షన్ విద్రోహ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ ఎంప్లాయిూస్ జేఏసీ, గెజిటెడ్ ఆఫీసర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు రవి, వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు హరికృష్ణ, ఠాకూర్, సుభాకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, రమేష్, శ్రీనివాస్, సేవానాయక్, రమణారెడ్డి, రామచంద్ర మూర్తి, రఘువీర్, సరోజన పాల్గొన్నారు.

ములుగు: సీపీఎస్ రద్దు కోరుతూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా భావిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాకేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వర్షంలోనూ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐక్య పోరాటాలకు తామంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాబోయే రోజులలో సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం సాధించేవరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షన్ సంఘాల జేఏసీ జాయింట్ కన్వీనర్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్, జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్, జేఏసీ కో కన్వీనర్, సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిూస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, టీఈఏ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, టీటీయూ జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య, సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోరిక సునీల్ నాయక్, ప్రధాన కార్యదర్శి కుమార్ పాడ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను అమలు చేయాలి

ఏటూరునాగారం: సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సురేందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2004 తర్వాత ఉన్న ఉద్యోగులకు సెప్టెంబర్ 1 నుంచి సీపీఎస్‌ను అమలు పర్చడంతో ఆ రోజు చీకటి రోజు అని అన్నారు.

సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి



ఏటూరునాగారం: జాలర్లకు లైఫ్‌జాకెట్స్, టార్చిలైట్స్‌ను అందజేస్తున్న అధికారులు



ఏటూరునాగారం: కొండాయిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు



గోవిందరావుపేట: భోజనం వడ్డిస్తున్న ఎంపీడీఓ జవహర్ రెడ్డి

ఏటూరునాగారం: లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని తహసీల్దార్ జగదీశ్, సీఐ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కొండాయి, మల్యాల గ్రామాల్లో అధికారులు పర్యటించి ముంపు ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారీ వర్షాల వల్ల కొండాయి జంపన్నవాగు మరింత ఉప్పొంగే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలన్నారు. జాలర్లు, ఫైర్ సిబ్బందికి టార్చ్ లైట్, అదనపు లైఫ్ జాకెట్స్, రైన్ కోట్స్‌లను అందజేసినట్లు తెలిపారు. మల్యాల, కొండాయి గ్రామాల్లోని, గోవిందరాజుల కాలనీలోని ప్రజలు ఇళ్లలో ఉండవద్దని విన్నవించారు. ఇందు కోసం కావాల్సిన ఏర్పాట్లు చేశామన్నారు. ఆర్ఐ కిరణ్, ఫైర్ స్పెషల్ ఆఫీసర్ కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్లు నాగేష్, నర్సింహారావు తదితరులు ఉన్నారు.

గోవిందరావుపేట: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని లోతట్టు ప్రాంత ప్రజలను గుర్తించి ఆయా పునరావాస కేంద్రాలు స్థానిక పాఠశాలలకు అధికారులు తరలించారు. మండల అధికారులు ఎంపీడీఓ జవహర్ రెడ్డి ఆదివారం మండల కేంద్రలోని దయ్యాల వాగు శివారులో గల ముంపు ప్రాంతం విల్సన్ కాలనీ ప్రజలను స్థానిక పాఠశాల పునరావాస కేంద్రంకు తరలించి భోజనాలు ఏర్పాటు చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు పునరావాస కేంద్రాల వద్దనే ఉండాలని అందుకు కావాల్సిన ఏర్పాట్లను ప్రభుత్వం చూసుకుంటుందని అన్నారు.

దంచికొట్టిన వాన

ఎస్ఎస్‌తాడ్వాయి: గాలివాన బీభత్సంతో మండలంలోని కొండపర్తి గిరిజన గ్రామం శనివారం రాత్రి అతలాకుతలమైంది. గాలి దుమారానికి గ్రామంలోని ఇళ్లపై పెంకులు పగిలిపోవడం తోపాటు రేకులు కిలోమీటర్ల దూరంలో పడ్డాయి. వర్షానికి ఇళ్లలోని సామగ్రి తడిచి ముద్దయింది. కరెంట్ స్తంభాల వైర్లపై చెట్లు పడడంతో గ్రామం అంధకారంలో ఉంది. విద్యుత్ సరఫరాల లేకపోవడంతో గ్రామంలో తాగునీటి సౌకర్యం లేకుండా పోయింది. చేతి పంపుల నీటినే వాడుకుంటున్నారు. వరుణదేవుడు కనికరించకపోతే ప్రాణాలకు నష్టం వాట్లిలేదని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మేడారం జాతర మాజీ చైర్మన్ అర్రెం లచ్చుపటేల్, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, పార్టీ నాయకులు గ్రామస్తులకు భోజనాలు వడ్డి పెటించారు.

రోడ్లు ధ్వంసం

భారీ వర్షానికి పస్రా తాడ్వాయి మధ్య మొండ్యా తోగు సమీపంలోని బ్రిడ్జి వద్ద రోడ్డు భారీగా కోతకు గురైంది. జలగలంచ బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహించడంతో బ్రిడ్జిపై రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. రోడ్లు ధ్వంసం కావడంతో పోలీసులు తాడ్వాయి నుంచి పస్రా మీదుగా భారీ వాహనాలను అనుమతించలేదు. భారీ వాహనాలను తాడ్వాయి నుంచి మేడారం మీదుగా మళ్లీంచారు. మండల కేంద్రంలోని తాడ్వాయిలో కూడా జాతీయ రహదారిపై వరద కోతకు గురైంది.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ సరళ

భూపాలపల్లి రూరల్: మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని కాలనీవాసులకు కౌన్సిలర్ కాగవెల్లి సరళ రాజ లింగమూర్తి సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఆదివారం 15వ వార్డు, కాకతీయ కాలనీ, ఇంద్రానగర్‌లో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ సరళ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బాదం ప్రణతి, సులోచన, మాటూరు రాధ, సుమలత, సంగీత మాకు జగదాంబ, తిప్పనవేణి సుమలత, రజిత, అంతడుపుల మమత, రజిత, అరుణ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు. అదేవిధంగా 17వ వార్డులో కౌన్సిలర్ మురళి, 29వ వార్డులో కౌన్సిలర్ చల్లూరి మమత కమలాకర్ మొక్కలు పంపిణీ చేశారు.

సభ్యత్వ నమోదులో ముందుండాలి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న సందీప్, రాజు

కాటారం: రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండలం ముందంజలో నిలిచేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని మండల యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, నాయకుడు చీమల రాజు అన్నారు. పలు గ్రామాల్లో కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, యువ నాయకుడు శ్రీనుబాబు ఏర్పాటు చేసిన ప్యానల్ గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న నాయకులు

మహాముత్తారం: మండలంలోని పాతరేగులగూడెం గ్రామానికి చెందిన చీపురు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పరామర్శించి 25కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా భాస్కర్‌నాయక్, కోడి మధునయ్య, కొండేటి కిష్టయ్య, అంకుల్, మానేటి కిరణ్, కోడి రాజు, చీపురు సమ్మక్క, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.